## మాడుగుల చంద్రారెడ్డికి
# ఘన సన్మానం



**పీర్జాదిగూడ, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్):**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్ మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డి దంపతులు ఐదేళ్లుగా ఎనలేని సేవలు అందించారని పార్థసారధి గూడ యోగా శాఖ కొనియాడింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం స్థానిక కాలనీ వాసులు, యోగా సభ్యులు కలిసి కట్టమైసమ్మ ఆలయ చైర్మన్ మాడుగుల చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందించారు. కట్టమైసమ్మ దేవాలయ చైర్మన్‌గా చంద్రారెడ్డి భక్తులకు అందిస్తున్న సేవలతో పాటు కాలనీలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్థసారధి గూడ యోగా మాస్టర్ శివ శంకర్ సహా పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను
# కలిసిన మాల నాయకులు

**తొర్రూరు మార్చి 23(క్విక్ టుడే న్యూస్)**



ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్ ను మాల మహానాడు జిల్లా నాయకులు ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిట్టి మల్ల మహేష్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ లు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అద్దంకి దయాకర్ విశేష కృషి చేశాడని, ఆయన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం గర్వకారణమన్నారు.రాజకీయ విశ్లేషకులుగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా ఆయనకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని తెలిపారు. దళితుల హక్కుల కోసం గత కొంతకాలంగా పోరాటం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి సైన్యం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గార ఉపేందర్, మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు సంద అనిల్, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, తొర్రూరు డివిజన్ యువ నాయకులు ఎనమల రాకేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ తరంగణి సమావేశం
# పలు సేవ కార్యక్రమాలపై కమిటీ సభ్యులు చర్చ



**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):**

కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, లక్ష్మీపురం కాలనీ, వడ్లపూడి, కూర్మన్నపాలెం ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జ్, బెల్లంకొండ అశోక్ రాజు ఆధ్వర్యంలో, జి వి వి ఎస్ రామకృష్ణంరాజు, జిల్లా సీప్ కో ఆర్డినేటర్, అనకాపల్లి జిల్లా అసెంబ్లీ సీప్ కోఆర్డినేటర్స్, దండుపాటి సన్యాసిరావు చోడవరం, ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షులు, పెందుర్తి సీప్ కోఆర్డినేటర్, కే కృష్ణం నాయుడు, తాళ్ల సుబ్బారావు నర్సీపట్నం, సూరాడ నూకరాజు ఎలమంచిలి, పూజ్యం నాగబాబు అనకాపల్లి, గొల్లపల్లి రాజేష్ మాడుగులు, సానా పల్లి సూర్యారావు పాయకరావుపేట, బీసీ మహిళా అధ్యక్షురాలు, జిల్లా కోఆర్డినేటర్ మహిళా అధ్యక్షురాలు, ఉమా మహేశ్వరి, ఈ విశాఖ తరంగణి సమావేశంలో పాల్గొని, వేద పండితులు, మహర్షి, చిన్న జీయర్ స్వామి, వారి యొక్క సంఘ సేవ కార్యక్రమాల గురించి, ఈ సమావేశంలో చర్చించడం జరిగింది, వారి యొక్క ఆశీస్సులు ప్రజలు అందరి పైన ఉండాలని కోరుకుంటూ ఈ సమావేశం ముగించడం జరిగింది, ఈ సమావేశంలో బీసీ ఉపాధ్యక్షులు కే కృష్ణం నాయుడు పాల్గొనడం జరిగింది, కూర్మ దాసు, పాకలపాటి అరవింద రాజు, వెన్నల అప్పలనాయుడు పాల్గొనడం జరిగింది.

## ఏపీ ఆర్టీఐ కమిటీ అనకాపల్లి జిల్లా
# ఉపాధ్యక్షుడిగా అర్జిల్లి అప్పలరాజు

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో:(క్విక్ టుడే న్యూస్):**





ఆంధ్రప్రదేశ్ ఆర్టిఐ కమిటీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడుగా అర్జిల్లి అప్పలరాజుగా జాతీయ అధ్యక్షుడు మదిరే రంగ సాయి రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని పెందుర్తి ఎంపీడీఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా సమాజానికి, దేశానికి, ప్రజలకు ఉపయోగపడేలా త్రికరణ శుద్ధిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తానని అర్జిల్లి అప్పలరాజు మాట్లాడారు.

## భగత్ సింగ్
# విప్లవ స్ఫూర్తి చిరస్మరణీయం

**కేసముద్రం, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్):**

ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి ఎంసిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి దేశంలోని యువతలో విప్లవ భావాలను రగిలించిన ధీరుడు భగత్ సింగ్ అని, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చిరస్మరణీయుడని ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి కొనియాడారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కట్టు కాలువ తండాలో ఆదివారం విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతిని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ భగత్ సింగ్ వంటి మహానీయుల త్యాగం వల్లనే మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందిందని అన్నారు. దేశాన్ని బ్రిటిష్ పాలకుల గుదిబండ నుండి విముక్తం చేయడానికి భగత్ సింగ్ తన జీవితాన్ని అంకితం చేశాడని తెలిపాడు. స్వేచ్ఛ కోసం పోరాడే ప్రతి భారతీయుడి హృదయంలో భగత్ సింగ్ ఆత్మ సజీవంగా ఉంటుందని అన్నారు. నిర్భయంగా ఉరిశిక్షను స్వీకరించిన భగత్ సింగ్, ధైర్యానికి ప్రతీకగా నిలిచాడని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో భగత్ సింగ్ పోరాటం ఒక అజరామర గాధగా నిలిచిందని అన్నారు. ఇంకొకరు బతికేందుకు తాను చనిపోవడానికి సిద్ధం అన్న భగత్ సింగ్ మాటలు ఇప్పటికీ దేశభక్తిని రగిలిస్తాయని అన్నారు.యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని, సమాజానికి మార్గదర్శకులుగా మారాలని సూచించారు. భగత్ సింగ్ చూపిన



మార్గంలో నడిచినప్పుడే మన దేశం నిజమైన స్వేచ్ఛను పొందుతుందని అన్నారు. ఈ రోజు భగత్ సింగ్ త్యాగాన్ని గర్వంతో స్మరించుకుంటూ, ఆయన ఇచ్చిన పోరాట స్ఫూర్తితో విప్లవ జోహార్లు అర్పిస్తూ ప్రజా పోరాటలకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చానాయక్, గుగులోతు దేవ్లా, వాంకుడోత్ కుమారస్వామి, ఆంగోత్ భీమా, మంగ కట్టయ్య, వాంకుడోత్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారి పర్యవేక్షణ
# లేకుండా విచ్చలవిడిగా మటన్

**నిబంధనలు గాలికి వదిలేసిన మటన్ షాప్ యజమానులు**

**రోడ్డు పక్కన మటన్ విక్రయిస్తున్న చోద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు**

**తొర్రూరు మార్చి 23(క్విక్ టుడే న్యూస్)**

పట్టణ కేంద్రంలోని వరంగల్ నుండి ఖమ్మంకు వెళ్లే రహదారి పక్కన విచ్చలవిడిగా మటన్ విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు స్థానికులు వాపోతున్నారు పూర్తి వివరాలకు వెళ్తే పట్టణ కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా మటన్ షాపులను ఏర్పరచుకొని పశువైద్య అధికారి పర్యవేక్షణ లేకుండా మటన్ షాప్ నిర్వాహకులు తన ఇష్టానుసారంగా గొర్రెలను,మేకలను కోస్తూ మటన్ విక్రయాలు చేయడంతో ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు తెలిపారు.కూరగాయలు, మటన్ షాపులు,చేపల కోసం కేంద్రంలోని గాంధీ చౌరస్తా కూడలిలో కోట్ల రూపాయలను



ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని నిర్మించినప్పటికీ అందులో కేవలం కూరగాయల విక్రయాలు మాత్రమే జరుగుతున్నాయి..మటన్ షాప్,చేపల కోసం నిర్మించిన పై అంతస్తులో మటన్ షాప్, చేపల షాపులు నిర్వహించకుండా రోడ్డు పక్కన నిర్వహించడం వల్ల వినియోగదారులు తమ తమ ద్విచక్ర వాహనాలను రోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో పాదాచారులకు,వరంగల్ నుండి ఖమ్మంకు వెళ్లే వివిధ వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కొన్ని సందర్భాలలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయేన సందర్భాల్లో కూడా ఉన్నాయని,కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మటన్ షాపులు నిర్వహించకపోవడంతో ప్రజాధనాన్ని వృధా చేయడం జరుగుతుందని,ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు



వెంటనే స్పందించి రోడ్లపై మటన్ విక్రయాలు,చేపల విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకొని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మటన్ షాప్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుచున్నారు.

## నేడు వాసవి క్లబ్
# కమిటీ ప్రమాణస్వీకారం

**అధ్యక్షులుగా చిదిరాల నవీన్ కుమార్**

**ముఖ్య అతిథులుగా గార్లపాటి శ్రీనివాసులు వేంశెట్టి కిషోర్ కుమార్**

**విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**తొర్రూరు మార్చ్ 23(క్విక్ టుడే న్యూస్)**



నేడు తొర్రూర్ వాసవి క్లబ్ అధ్యక్షునిగా చిదిరాలు నవీన్ కుమార్, ప్రధాన కార్య దర్శిగా ఇమ్మడి రాంబాబు,కోశా ధికారిగా గోపారపు.నిరంజన్ ప్రమాణ స్వీకా రం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని రామా ఉపేందర్ గార్డెన్ లో అంగరంగ వైభ వంగా ప్రమాణ స్వీకారం కలదు. ఇట్టి కార్యక్ర మానికి చీఫ్ గెస్ట్ గా గార్లపాటి శ్రీనివాసులు వేమిశెట్టి కిషోర్ కుమార్ అతి థులుగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామి డాల యశస్విరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి,వాసవి క్లబ్ అతిరథ మహారాజులు హాజరవుతున్న కార్యక్రమానికి తొర్రూ ర్ వాసవి క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని వాసవి క్లబ్ కమిటీ వారు ఆహ్వానించుచున్నారు.

# అలరించిన సినీ స్వరాభిషేకం



**మిర్యాలగూడ, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్ )**

మిర్యాలగూడలో ఒక నూతన వరవడిలో కొత్త కొత్త కళాకారులను పరిశీలించిన ఉద్దేశంతో ఇప్పటికీ ఎనిమిది సార్లు స్వరాభిషేకం నిర్వహించినట్లు మిర్యాలగూడ కళావేదిక నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక మిర్యాలగూడలోని శాంతినగర్ లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి గుడిలో దేవాలయ కమిటీ సహాయ సహకారాలతో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, సినీ స్వరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి గాయకులు హాజరై లైవ్ ట్రాక్ పైన ఘంటసాల, జేసుదాసు, బాలసుబ్రమణ్యం పాటలు పాడి సభకులను అలరించారు. సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ మిర్యాలగూడ కళాకారులకు నిలయమని కళాకారుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఏలె సత్యనారాయణ, యం.సత్యనారాయణ చారి, జే.శ్రీనివాసచారి, కే. శ్రీనివాస్, కందుకూరి సుదర్శన్, కే.మురళీధర్, ప్రతాప్, షేక్ బాబ, ఎస్.సత్యనారాయణ, ఎల్లయ్య, అండాలు, పి.సుజాత, శైలజ, సరస్వతి, నవ్య, మౌనిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ తాసిల్దార్ కార్యాలయంలో
# లోకనాయకుడిదే పెత్తనం

**ఆఫీసులో ఆయన ఎంత చెబితే అంతే..**

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (క్విక్ టుడే న్యూస్):**




లిఅనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పరవాడ తాసిల్దార్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు రోజురోజుకీ వెలుగుతున్నాయి. తప్ప మార్పే రానే రాలేదు! పరవాడ తాసిల్దార్ కార్యాలయం కేరాఫ్ అడ్రస్ మారింది. ఇక్కడ అధికారులు తీరు మాత్రం వారి రూటే సపరేట్ " ముఖ్యంగా తాసిల్దార్ కార్యాలయంలో అవినీతి ఉందా తనంతో సముద్రపు అలలు లాగా రోజు రోజుకి పోటెత్తుతున్నాయి. పరవాడ తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు చిన్న చిట్కా పెద్ద తేడా లేకుండా మొత్తం అందరూ అవినీతిలో ముందస్తు స్థాయిలో మంచి పేరు తెచ్చుకున్న. పరవాడ తాసిల్దార్ కార్యాలయం. అందుకే ఈ సినిమా తీశాం. ఎవరిని ఉద్దేశపూర్వకంగా కాదు కేవలం కల్పితం మాత్రమే!. పుష్ప సినిమాకి పరవాడ తాసిల్దారు కార్యాలయానికి ఒకటే స్టోరీ. పుష్ప సినిమాలో. నటించిన వారి పేర్లు": శకావత్తు..కేశవ.మంగళం శీను. లోకనాయకుడు పెద్దాయన. తాసిల్దార్ కార్యాలయంలో. లోకనాయకుడు. ముఖ్యంగా : పెద్దాయన స్థాయి ఉన్న లోకనాయకుడు. వేదం మంత్రాలు. మిగతాదంతా. పుష్పదే రియల్ స్టోరీ. హీరో" కి/ కేశవ ఏది చెప్తే అది అవ్వాల్సిందే" అప్పుడే డాక్యుమెంట్ మీద సంతకం పుడుతుంది. ఆ తర్వాత మంగళ శీను కలవాల్సిందే" మరి మంగళం శీను వాటా.అక్కడ లెక్క ఇక్కడ లెక్క తగ్గేదేలే అది మంగళ శీను రూటు. ఇక్కడున్న తాసిల్దార్ కార్యాలయంలో లోకనాయకుడు పెద్దాయన స్టైల్ లో ఎంత చెప్తే అంత!. ముఖ్యంగా పుష్పకు. లోకనాయకుడు పెద్దాయనకు సూత్రధారి" కేశవ. పుష్ప పెద్దాయన ఏం చెప్తే అదే చేస్తాడు కేశవ. వెంటనే కేశవ చేతిలో ఫైల్ తయారీ అవుతుంది. వీరికి అండగా. శకావత్ కాపుల కాస్తాడు! మాకు అన్యాయం జరిపిస్తారని శకావత్ న్యాయం చేస్తాడని ఫిర్యాదు ఇస్తే తిరిగి వాళ్ల మీద తప్పుడు కేసులు పెడతాడు. శకావత్. నేను చెప్పిందే వేదం నా మాట లెక్క చెయ్యకపోతే ఈ సంగతి చూస్తాం.అంటున్న శకావత్తు: లేనిపోని కేసులు పెడుతున్న శకావత్. మరి ఈయన వాటా ఎంతో:ఈయన రూటు సపరేటు? వివరాలు వస్తే": పరవాడ మండల గ్రామంలో ఎన్నో ప్రభుత్వ భూములు అలాగే గడ్డలు వాగులు. గుట్ట. చెట్టు.పొట్ట.కొండ పోరంబోకు స్థలాలు.అసలు వదిలేదేలే అది పుష్ప లోకనాయకుడు పెద్దాయన కమిట్మెంట్" ఈ పుష్పాకి ఉన్న అధికారులు అండగా నిలుస్తున్నారు. అందుకే ఈ పుష్ప ఆగడాలు ఇంకా మరింతగా ఎక్కువవుతున్నాయి. ఎదిరించి ప్రశ్నించే పత్రిక విలేకరుల మీద కూడా దౌర్జన్యం రౌడీయిజం వెనకాడకుండా చేస్తున్న. ఈ పుష్ప.!'వార్త కథనాల్లో ఎన్ని వచ్చినా నాకు భయం ఏం భయం!/ ఏం రాసుకుంటే రాసుకోండి నారూటు సపరేటు. రూట్ అసలు తగ్గేదేలే "ఏసీబీ వారు కూడా ఈ పుష్పను చూసి భయపడుతున్నారు. అది ఇక్కడ పరవాడ తాసిల్దార్ కార్యాలయం రేంజ్ కొన్ని కోట్ల ప్రభుత్వ భూములు హవాలా మింగేస్తున్న పుష్ప పెద్దాయన లోకనాయకుడు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

సోమవారం 24 మార్చి 2025

quicktodaynews.com



## మిర్చి కూలీల వాహనం బోల్తా పడి పలువురికి గాయాలు

**నర్సింహులపేట వద్ద ఇటీవలేఅయ్యి మహబూబాబాద్ హాస్పటల్‌లో చికత్స పొందుతుండగా ఆదివారం బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లీ దయాకర్ రావు**



**మహబూబాబాద్ మార్చి 23(క్విక్ టుడే న్యూస్)**

నర్సింహులపేట మండలం నాగారం గ్రామ శివారులో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరగగా తొర్రూర్ మండలానికి చెందిన చర్లపాలెం,ఫతేపురం గ్రామాలకు చెందిన మిర్చి కూలీలు రోజువారీ కూలీ పనుల నిమిత్తం వాహనంలో బయలుదేరిన క్రమంలో వారు ప్రయాణిస్తున్న వాహనం నాగారం గ్రామ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడగా ఈ ప్రమాదంలో చర్లపాలెం గ్రామానికి చెందిన వారు గాయపడిన వారిని సమీపంలోని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటుండగా ఆదివారం హాస్పటల్ కి వెళ్లి బాధితులను పరామర్శించిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరి తక్షణమే ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబాలకి పది లక్షలు,గాయపడిన కుటుంబాలకి ఐదు లక్షలు ఇవ్వాల్సిందిగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య,మండల అధ్యక్షులు పసుమర్తి సీతరాములు,కుర్ర శ్రీనివాస్, ప్రవీణ్ నాయకులు తదితరులు పాలొగొన్నారు...

## ఆర్ధిక సాయం అందించిన గడ్డం పురుషోత్తం రెడ్డి

**మాడుగులపల్లి, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్)**



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి పాములాపహాడ్, చిలుమర్తి గ్రామాలలోని గత కొన్ని రోజులకింద అకాల మరణం చెందిన కొండా శ్రీను, దాసరి నాగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండు కుటుంబాలకు రూ. 5000 చొప్పున ఆర్ధిక సహాయం అందించడం జరిగింది. నాగయ్య ముగ్గురు పిల్లలకు భవిష్యత్తులో అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ విషయమై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లాక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారిని అన్నివిధాలుగా ఆదుకుంటాము అని భరోసాను ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో మాడ్గులపల్లి తాజా మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, దామిడి గోపాలరెడ్డి, తోపుచర్ల తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, పాములపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోట సత్తిరెడ్డి, హరికృష్ణరెడ్డి, యాదగిరి, సైదులు, సతీష్, సైదులు, అంజయ్య, వెంకన్న, శోభనబాబు, శ్రీకాంత్, లింగయ్య, అంబేద్కర్, కర్ణాకర్ రెడ్డి, చిరుమర్తి మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదం పై పోరాడాలి

**- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**



**వేములపల్లి, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్)**

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదం పై పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ షహీద్ స్ఫూర్తితో మతోన్మాదం పై పోరాడాలని అన్నారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాల వయస్సులో ఉరికంబాన్ని ముద్దాడారని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు తమ జీవితాలను తునప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు. కానీ నేటి యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా భగత్ సింగ్ కోరుకున్నటువంటి స్వేచ్ఛ, సమానత్వం, విద్యా, ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. విథ్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హాస్టల్ సమస్యలు డైట్, మెస్ చార్జీలు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. యువతకు యూత్ డిక్లరేషన్ అమలు చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రములో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూర్ గోవర్ధన, మాజీ ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్, మండల కార్యదర్శి పుట్ట సంపత్, డివైఎఫ్ఐ మండల నాయకులు వడ్డగాని సైదులు, మల్లికంటి నరేష్, పుట్టల సైదులు, రాజు, వంశీ, పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాపర్టీ టాక్స్ వెంటనే చెల్లించాలి

**- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**

**మిర్యాలగూడ, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్)**




మిర్యాలగూడ పట్టణ ప్రజలందరు ప్రాపర్టీ టాక్స్ సంబంధించి అందరికి తెలియజేయునది ఏమనగా, మునిసిపాలిటీకి ఆస్తిపన్ను కీలకమైన ఆదాయ వనరు, రోడ్డు నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా మరియు ప్రజా భద్రత వంటి ముఖ్యమైన సేవలకు నిధులు సమకూరుస్తుంది. చెల్లింపులో జాప్యం నగర అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. అందుచేత మిర్యాలగూడ మున్సిపాలిటీ మరియు పట్టణ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లించని ఆస్తి యజమానులందరు అతి త్వరితముగా మీ యొక్క ఇంటి ఆస్తి పన్నును చెల్లించవలసిందిగా కోరనైనది. ఆలస్యంగా చెల్లింపులు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు, చట్టపరమైన చర్యలు మరియు ఆస్తి జప్తుకు దారితీయవచ్చు. చెల్లించడంలో విఫలమైతే భారీ జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చాలా కాలంగా చెల్లించాల్సిన పన్నులు ఉన్న ఆస్తులు జప్తును ఎదుర్కోవలసి రావచ్చు, ఆస్తి పన్ను చెల్లించు పద్ధతులు 1. చెల్లింపు వివరాల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని లేదా మీ సంబంధిత వార్డ్ ఆఫీసర్ ను సంప్రదించి పి ఓ యస్ మీషిన్ ద్వారా మీ ఆస్తి పన్ను చెల్లిం చండి. 2. అధికారిక వెబ్‌సైట్ కి లాగిన్ అవ్వండి మరియు మీ ఇంటి నెంబర్ ద్వారా మీ ఆస్తి పన్ను ను చెల్లించండి. 3. మీ సేవ కేంద్రం ను సంప్రందించండి. అనవసరమైన ఇబ్బందులను నివారించండి. మీ బకాయిలను ఇప్పుడే చెల్లించండి.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**-అథ్లెటిక్స్ కోచ్ డాక్టర్ వెంకట సుబ్బారావు**

**హయత్‌నగర్, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్):**

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏషియన్ అథ్లెటిక్స్ కోచ్ డాక్టర్ వెంకట సుబ్బారావు సూచించారు శ్రీ చైతన్య స్కూల్ ఫౌండర్ బి ఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ జోనల్ క్రీడలు ఆదివారం హయత్ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ కల్ప బ్రాంచ్ లో జరిగాయి ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ పర్సన్ రాజశేఖర్ శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం సతీష్ జోనల్ పీఈటీలు అయోధ్య అమిన్ బాబు హాజరయ్యారు ఈ సందర్భంగా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు స్పోర్ట్స్ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు త్రో బాల్ వాలీబాల్ బ్యాడ్మింటన్ లో సాయి నగర్ బ్రాంచ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు 100 మీటర్ల పరుగు పందెంలో లక్ష్మీ ప్రసన్న రెండో బహుమతి గెలుపొందింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అంజనేదేవి ఆర్ ఐ లు



వెంకటరెడ్డి రవీందర్ రెడ్డి జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ రఘువంశి డీన్ రఘుపతి ఏవో ప్రమోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా షహీద్ భగత్ సింగ్ వర్ధంతి



మేడిపల్లి, మార్చి 23 (క్విక్ టుడే న్యూస్): మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తా లో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ గారి వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపరాజు అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమమునకు రచ్చ కిషన్ మరియు జె లక్ష్మి మరియు బాపరాజులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర సమరయోధుడు ప్రఖ్యాత ఉద్యమకారుడు అని ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరచాడని తెలియజేశారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లకారుడని కొనియాడారు. అతడు ఒక్కడు ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా కొనియాడ పడుతున్నాడు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం పార్టీ స్థాపక సమితిలో ఆయన ఒకడని తెలియజేశారు. భారత్ లో బ్రిటిష్ పాలను వ్యతిరేకిస్తూ విప్లమాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడు. అని తెలియజేశారు. యుక్త వయసులోనే ఐరోపా విప్ల ఉద్యమాలను గురించి చదివిన భగత్ సింగ్ సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడని అనేక విప్లవాత్మక సంస్థలలో అతడు చేరాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె ప్రమీల మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సిహెచ్ మాధవి ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి దండు రమేష్ మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు బి ఐలయ్య, ఇస్తారి, సోమరాజు, బొందయ్య, కనకయ్య, ది మదర్, తమన్నా, జ్యోతి, రమతార ,నర్సమ్మలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట

# స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేద్దాం

**-పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు**

**-కె.యు.లో కామ్రేడ్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి**

**వరంగల్ మార్చి 23(క్విక్ టుడే న్యూస్)**

భారత జాతీయోద్యమ విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత కుల,మత, దోపిడీ, ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాలు ఉధృతం చేద్దామని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసిం హ రావు పిలుపునిచ్చారు.ఆదివారం కాకతీయ విశ్వ విద్యాలయం మొదటి గేటు ముందు కె.యు. గర్ల్స్ హాస్టల్స్ లో ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పువ్వులతో ఘనంగా నివాళి అర్పించి, 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ...అతి చిన్న వయసులో నునూగు మీసాల నవయవ్వనంలో భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబానికి అర్పించి షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ లు భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మోడీ ప్రభుత్వం భారత జాతీయోద్యమంలో ప్రాణాలర్పించిన జాతీయోద్యమ విప్లవ వీరుల జీవిత చరిత్ర ను పాఠ్యాంశాలలో నుంచి తొలగిస్తూ భవిష్యత్ తరాలకు వారి పోరాట సాహసాలు,స్ఫూర్తి, చేసిన త్యాగాలు తెలియకుండా కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదన్నారు.నాడు భారతదేశాన్ని బ్రిటిష్ పాలకులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే,నేడు మోడీ ప్రభుత్వ అండదండలతో ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులు, అనేక బహుళ జాతి కంపెనీలు దేశ సంపదను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




నేటి విద్యార్థి యువత భారత జాతీయ ఉద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి సమానత్వ సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష, గణేష్ , వంశీ,సహాయ కార్యదర్శులు ,యాదగిరి,చందన, కోశాధికారి సంగీత, యూనివర్సిటీ నాయకులు చారి, పెరియార్ ,మల్లేష్, శ్రీజ, నరేష్, సాధన, మనోజ్, నవీన్, అంజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన శివంశీక



## ప్రత్యేకంగా సన్మానం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**హైదరాబాద్ మార్చి 23(క్విక్ టుడే న్యూస్)**

బంజారాహిల్స్ లో ఎమ్మెల్యే నివాసంలో తొర్రూరు పట్టణానికి చెందిన సతీష్ భవనిల కుమార్తె శివంశీక ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది..ఈ విజయాన్ని గుర్తించి, శివంశీక ను అభినందించేందుకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆమెను ప్రత్యేకంగా ఆహ్వానించి



సత్కరించారు. చిన్నారి ప్రతిభను మెచ్చుకొని, ఎమ్మెల్యే ఆమె భవిష్యత్తు విజయాలకు తన శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ..మన రాష్ట్రంలోని చిన్నారులు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చూపిస్తూ గొప్ప విజయాలను సాధిస్తున్నారు. శివంశీక వంటి చిన్నారులు మనకెంతో గర్వకారణం. ఆమె సాధన, కృషి ఆదర్శంగా నిలుస్తోంది. ఇటు వంటి యువ ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా ఉంది. ఆమెకు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు నేను నా మద్దతును అందిస్తాను అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో శివంశీక తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు, చెస్ కోచ్ అభిమానులు పాల్గొన్నారు. హన్సికకు స్వాగతం పలికిన అనంతరం, ఎమ్మెల్యే చిన్నారికి శాలువా కప్పి మెమెంటో అందజేశారు.ఈ ఘనత శివంశీక తొర్రూరు పట్టణానికి, రాష్ట్రానికే గౌరవాన్ని తీసుకొచ్చింది..